

# మనం

## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం । 26 । అక్టోబర్ । 2023 । పేజీలు : 6


## చింత ప్రభాకర్‌ను గెలిపిస్తే సంగారెడ్డి అభివృద్ధి నా బాధ్యత: మంత్రి హరీష్‌రావు



2 లో

- గెలుపే లక్ష్యంగా పావులు
- ప్రచారంలో ముందున్న బిఆర్ఎస్
- అభ్యర్థుల ఎంపికలో ప్రతిపక్షాల బిజీబిజీ
- జంపింగ్ జపాంగ్‌లకు భలే గిరాకీ

# ఎదుర్కోవడం ఎలా..?








**సిద్దిపేట, అక్టోబర్ 25, మనం న్యూస్ ప్రతినిధి....**

విజయమో... వీర స్వర్గమో తేలాల్సిన సమయమిదే... ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ లేదు... ఏది ఏమైనా గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీల వ్యూహాలు ... మొత్తంగా చదరంగాన్ని తలపిస్తున్న రాజకీయ మంత్రాంగం... ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయ చైతన్యానికి పెట్టని కోట. ఉమ్మడి జిల్లాలో ఏ పార్టీది ఆధిపత్యమైతే ఆ పార్టీదే ప్రభుత్వం. అనాదిగా వస్తున్న ఆనవాయితీ ఇది. ఎంతో మంది ఉద్దండులు, యోధానయోధులకు రాజకీయ బిక్ష పెట్టిన మెతుకుసీమ మరోసారి సరికొత్త పరీక్షకు సమాయత్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా త్రిముఖ పోటీ నెలకొన్న రాజకీయ చదరంగంలో విజేతలెవరో, పరాజితులెవరో తేలాల్సిన సమయం ముందుంది. ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయ ముఖ చిత్రంపై 'మనం' ప్రత్యేక కథనం. ఇప్పటికే రెండుమార్లు అధికారం.. ఉద్యమ నాయకుడు కేసీఆరే మరోమారు హ్యాట్రిక్ సీఎం అంటూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటనలోనూ, ప్రచారంలోనూ దూసుకుపోతుంది. బలమైన క్యాడర్, సంక్షేమ పథకాలే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ తన ప్రచార వేగాన్ని ముమ్మరం చేస్తే అందుకు ఏ మాత్రం తగ్గేదే లేదన్నట్టు ప్రతిపక్షాలు సైతం ఢీ అంటే ఢీ అంటున్నాయి. సరైన ప్రత్యర్థులు ఎదురుపడితే తప్ప రాజకీయ మజా ఉండదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్ధండులంతా ప్రత్యర్థులుగా ఉండడంతో ఓటరు నాడి ఎటువైపో తెలియక పార్టీ శ్రేణులు అననుకూల సర్వేలతో నైరాశ్యంలో పడిపోతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం మరోమారు వార్తల్లో నిలవబోతుంది. ఏకంగా గతంలో ప్రభుత్వంలో ఓ వెలుగు వెలిగి కేసీఆర్‌కు అత్యంత అనుకూలుడిగా పేరొందిన ఈటల రాజేందర్ అనివార్య పరిస్థితుల్లో పార్టీని వీడి బీజేపిలో చేరి హుజురాబాద్ ఉప ఎన్నికల్లో తన సత్తా జనమేనని విజయంతో మిగతా 2లో..

## ఓటింగ్ యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి



### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట, అక్టోబర్ 25, మనం న్యూస్ ప్రతినిధిః శాసనసభ సాధారణ ఎన్నికల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఓటింగ్ యంత్రాలు, వివి ప్యాటల్‌ల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ బృంద ప్రధాన అధికారి అయోధ్యరెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మిగతా 2లో..

## నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా సునీత లక్ష్మారెడ్డి

### బి ఫామ్ అందించిన సీఎం కేసీఆర్



5 లో



## అంగరంగ వైభవంగా అమ్మవారి నిమజ్జనం



మిరుదొడ్డి, అక్టోబర్ 25, మనం న్యూస్‌: మిరుదొడ్డి, అక్బర్‌పేట మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో మంగళవారం రాత్రి శ్రీ దుర్గాదేవి అమ్మవారి నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మిరుదొడ్డిలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ సమితి, హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు నవరాత్రులు పూజలందుకొని నిమజ్జనానికి బయల్దేరారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ భజనకారులు భజనలు చేస్తూ చిన్నారుల నృత్యాలతో డప్పు చప్పుళ్ల మధ్య అమ్మవారిని పుర వీధుల గుండా ఊరేగిస్తూ నిమజ్జనానికి తరలించారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా గ్రామస్తులంతా కలిసికట్టుగా ఉంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి సహకరించిన దాతలను శాలువాతో సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామస్తులపై ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. చిన్నారుల నృత్యాలు, యువకుల డ్యాన్స్‌లు చూపరులను అలరింపజేశాయి. మండల కేంద్రంలో అమ్మవారి నిమజ్జన కార్యక్రమంతో ఒక పండుగ వాతావరణం నెలకొంది.

## ఓటింగ్ యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి




మొదటి పేజీ తరువాయి..



ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారులు, సెక్టార్ అధికారులకు వివిప్యాట్ మిషన్లు, బ్యాలెట్ మిషన్, కంట్రోల్ యూనిట్లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ ప్రారంభించడానికి ముందు మాక్ పోలింగ్ నిర్వహణ, ఈవియం, వివిప్యాట్‌ల కనెక్షన్లు, బ్యాలెట్ యూనిట్లను సెట్టింగ్ చేసుకోవడం వంటివాటితోపాటు అవన్నీ సరిగా ఉన్నాయో లేదో చూసుకో వాలన్నారు. శిక్షణ అనంతరం యంత్రాలకు సంబంధించిన మ్యానువ ల్స్‌పై సంపూర్ణ అవగాహనతో సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ సక్రమంగా అమర్చి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక, గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్‌డీఓలు గరిమా అగ్రవాల్, బన్సీలాల్, రమేష్, బాబు, బెన్ షాలం, తూప్రాన్ ఆర్డీఓ జయచంద్రారెడ్డి , ఎన్నికల సూపరింటెండెంట్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదుర్కోవడం ఎలా..?

మొదటి పేజీ తరువాయి..

నిరూపించారు. మరోమారు కేసీఆర్ ఆలోచనలు, వ్యూహాలు, ఎత్తుగడలు అనువనువూ తెలిసిన ఈటల రాజేందర్ ఏకంగా కుంభస్థలాన్ని కొట్టేందుకు ఒక రకంగా చెప్పాలంటే యుద్ధమే చేస్తున్నారని చెప్పవచ్చు. ఇప్పటికే గజ్వేల్‌లో మార్కును చాటుతూ ఒక వర్గాన్ని తన వైపు తిప్పుకున్నారు. వెనువెంటనే తేరుకున్న కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి నేనున్నా.... మీరంతా ఆశీర్వదించండి.. ఎక్కడికీ పోవట్లేదు.. ఉత్త పుకార్లు నమ్మద్దు... మూడోసారి ప్రభుత్వం మనదే.... అనే బలాన్ని, ధైర్యాన్ని కార్యకర్తల్లో నింపే ప్రయత్నం చేసినా ఏమూలో కాసింత అనుమానమే కనిపిస్తోంది. సిద్దిపేట విషయానికొస్తే స్వపక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అందరి పనులు చేస్తున్న హరీష్‌రావుపై పోటీకి నిలిపేందుకే ప్రతిపక్ష పార్టీలు భయపడుతున్నట్లుగానే స్థానికంగా ఉన్న పార్టీల్లోని నాయకులు సైతం అమ్మో.....! హరీష్‌రావా... అంటూ భయపడడం చూస్తుంటే రికార్డు మెజార్టీ పక్కానే అన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే దుబ్బాక ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుగా ప్రజల్లో నిలిచిన బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఈమారు గట్టి పోటీ ఎదుర్కొనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకవేళ కాంగ్రెస్ టికెట్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డికే రాకుంటే రఘునందన్‌దే గెలుపు అన్న అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. మెదక్ జిల్లాలో ఎదురు లేని శక్తిగా ఎదిగిన పద్మాదేవేందర్‌రెడ్డిని ఈసారి ఎన్నికల్లో మైనంపల్లి రోహిత్ అనే అస్త్రం అనుక్షణం వెంటాడుతోంది. ఇక్కడి నుంచే పని చేయడం, టిడిపి పార్టీలో జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన పరిచయాలు, అనుభవం ఇక్కడ రోహిత్‌కు అనుకూలంగా మారే అవకాశాలు లేకపోలేదు. ఇకపోతే గతంలో నల్లేరుపై నడకలా సాగిన ఆయా నియోజకవర్గాల్లోని అభ్యర్థుల పరిస్థితి రోజురోజుకు తీసికట్టుగా మారుతుందనే చెప్పవచ్చు. బిఆర్ఎస్ పార్టీ గతంలోనే ఉమ్మడి జిల్లాలోని అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన నేపథ్యంలో ఒక్క నర్సాపూర్‌ను మినహాయించింది. ప్రస్తుతం నర్సాపూర్ అభ్యర్థిగా సునీత లక్ష్మారెడ్డిని ఎంపిక చేయడంతో ప్రచారంలో తలమునకలైంది. అయితే ప్రతిపక్షాలు సైతం ధీటైన అభ్యర్థులను స్థానికుల నుండి కానీ, అవసరమైతే మరొక్క చోటు నుండైనా కానీ తెచ్చి నిలిపి సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతున్న పరిస్థితుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చూడాలి మరి. చివరగా ప్రస్తుత ఎన్నికలు జంపింగ్ జపాంగ్‌లకు డబ్బును తెచ్చిపెట్టే సందర్భాన్ని క్రియేట్ చేశాయనే చెప్పవచ్చు. కార్యకర్తలే తమ బలం, బలగం... అంటూ చెప్పుకుంటున్న నాయకులు ఏ పార్టీ నుండి అవకాశం వచ్చిందే తడవుగా తమ పరిస్థితిని చక్కబెట్టుకునేందుకు అటువైపు అంటకాగుతున్నారు. కార్యకర్తల అభిప్రాయాలకు విలువ ఇస్తున్నామంటూ గొప్పలు చెప్పుకోవడం తప్పితే ఎక్కడ కూడా కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్న సందర్భాలు లేవనే చెప్పవచ్చు. ఏదేమైనా జంపింగ్ జపాంగ్‌లతో ఓట్లు మర్లుతాయో లేదో తెలియదు కానీ వారి కడుపులు మాత్రం తెగ నిండుతున్నాయని చెప్పక తప్పదు మరి. ఏది ఏమైనా గతంలో ఎప్పుడూ లేని విధంగా ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయ ఎన్నికల అవనిపై ఉద్దండుల పోటీతో మరోమారు దృష్టంతా ఇటువైపే కేంద్రీకృతమైందని చెప్పక తప్పదు మరి.

## చింత ప్రభాకర్‌ను గెలిపిస్తే సంగారెడ్డి అభివృద్ధి నా బాధ్యత




సంగారెడ్డి, అక్టోబర్ 25, మనం న్యూస్‌: సంగారెడ్డిలో చింత ప్రభాకర్‌ను గెలిపిస్తే సంగారెడ్డి అభివృద్ధి నా బాధ్యత అని మంత్రి హరీష్‌రావు అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని 26వ వార్డులో చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన మూడు వందల మంది నాయకులు మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సంగారెడ్డి ప్రజల కష్టసుఖాలతో సంగారెడ్డి ఎమ్మెల్యేకు పని లేదన్నారు. ఆరోగ్యం దెబ్బతిన్నా సంగారెడ్డి అభివృద్ధి కోసం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేసిన వ్యక్తి చింతా ప్రభాకర్ అన్నారు. చింత ప్రభాకర్ వంటి మంచి వ్యక్తికి మీ ఓటును వేసి గెలిపించాలని కోరారు. చింతా ప్రభాకర్‌ను గెలిపిస్తే సంగారెడ్డిని అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానని మంత్రి స్పష్టం చేశారు.

# సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలి

**-సోషల్ మీడియా కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**



సంగారెడ్డి, అక్టోబర్ 25, మనం న్యూస్‌: సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఎన్నికలకు సంబంధించిన అంశాలను నిశితంగా పరిశీలించాలని సూచించారు. వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్, షేర్‌చాట్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ రకాల పోస్ట్‌లు చేస్తారని, వాటిలో ఎన్నికలకు సంబంధించిన అంశాలను గుర్తించాలన్నారు. ఫోటోలు, వాయిస్ రికార్డ్ మెసేజ్‌లు, పోస్టర్లు, పాంప్లెంట్ల ద్వారా ప్రచారం చేస్తుంటారని, సోషల్ మీడియా సెల్‌కు సంబంధించిన అధికారులు, సహాయ సిబ్బంది ప్రతి రోజు పూర్తి స్థాయిలో సోషల్ మీడియా ప్లాఫామ్



లను పరిశీలించాలని సూచించారు. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నా వ్యక్తిగత దూషణలు, తప్పుడు వార్తలు ప్రచారం చేసినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘిస్తే ఎన్నికల నోడల్ అధికారికి పంపాలని సూచించారు. ఆయా నివేదికలను ప్రతి రోజు సీఓకు పంపాలన్నారు. ఎంసిసి, ఎంసిఎంసి, మీడియా సెల్, సోషల్ మీడియా సెల్, కంట్రోల్ రూమ్ , ఎక్స్‌పెండీచర్ మానిటరింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సోషల్ మీడియా సెల్ యాక్టివ్‌గా ఉండాలని, గుర్తించడం, కమ్యూనికేషన్, డ్యాకుమెంటేషన్, రిపోర్టింగ్ సరిగా చేయాలని సూచించారు. ఏవైనా ఉల్లంఘనలు జరిగినట్లయితే ప్రజలు నిర్భయంగా సోషల్ మీడియా కంట్రోల్ రూమ్‌కు వాట్సప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు సురేష్, మోహన్, రాధాబాయి, విజయలక్ష్మి, ఈడియం ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్యాయం పేరుతో మోసం చేసిన బిఆర్ఎస్

## ఎంపిగా ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గానికి ఏం చేశాడో చెప్పాలి

## మరోసారి ఆశీర్వదిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తా

## దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు







దుబ్బాక, అక్టోబర్ 25, మనం న్యూస్ః సబ్బండ వర్గాలకు సమన్యాయం చేస్తానంటూ మోసం చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. బుధవారం రోజున చేగుంట మండలం చందాయిపేట, కసాన్‌పల్లి, అనంతసాగర్, ఉల్లితిమ్మాయిపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీల సంఖ్య అధికంగా ఉందని, కానీ ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయకుండా కుటుంబ పాలనకే కేసీఆర్ అంకితమయ్యాడన్నారు. ఎన్నడూ లేని విధంగా ఎన్నికల ముందే మద్యం టెండర్లు వేసి అక్రమంగా ఆస్తులు సంపాదించుకుంటున్నాడన్నారు. ప్రతి ఇంటికి రూ. 2016 పింఛన్ ఇస్తున్నానంటూ గొప్పలు చెప్పుకుంటూ రూ.24 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాడని, కానీ మద్యం ద్వారా ప్రతి నెల రూ.55 వేల కోట్లు వెనుకేసుకుంటున్న సంగతి ప్రజలు మర్చిపోతున్నారన్నారు. ప్రతి ఒక్క నాయకుడు జై తెలంగాణ అనే ఉద్యమం నుండే పుట్టారని గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఎంతోమంది విద్యార్థుల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్క కుటుంబానికి కూడా తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యోగం ఇవ్వలేని స్థితిలో ఉన్న దద్దమ్మ పార్టీ ఏదంటే కేవలం బిఆర్ఎస్ పార్టీయే అన్నారు. అంతేకాకుండా తాను గెలిచిన నుండి చేగుంట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచానని, చేగుంట నుండి మక్కరాజ్‌పేట మీదుగా బిటి రోడ్డు, చేగుంట బ్రిడ్జి కింద ఓఆర్ఆర్ రోడ్డు వేశానన్నారు. కానీ ఎంపి ప్రభాకర్‌రెడ్డి గెలిచిన ఇన్నేళ్లలో ఏ ఒక్క గ్రామానికైనా వచ్చాడా అని ప్రశ్నించారు. అంతేకాకుండా రెడ్డిపల్లి గ్రామానికి రోడ్డు లే క రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దళిత బిడ్డలు చనిపోతే కనీసం పరామర్శించలేని వ్యక్తి నేడు ప్రజలను ఎలా గుర్తు పెట్టుకుంటాడో తెలుసుకోవాలన్నారు. నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తాను తప్ప రాజకీయ లబ్ధి కొరకు ప్రాకులాడనన్నారు. తాను చేసిన రెండున్నర సంవత్సరాల పాలనలో ఏ ఒక్క కాంట్రాక్టర్ దగ్గర తలవంచక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, అందరిలా కమీషన్‌లు తీసుకోలేదని గుర్తు చేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కువ మంది చనిపోయిన జనాభా ఎక్కడ అంటే, కేవలం తెలంగాణలో మద్యానికి బానిసై చనిపోయారన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి తనకు ఢిల్లీలో పెద్ద పెద్ద నాయకులు తెలుసని చెప్పడం సిగ్గుచేటని, అన్నీ తానే చేస్తున్నానని చెప్పడం సరైంది కాదన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో దుబ్బాక నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశాడో ఒక్కసారి ప్రజలకు చూపించాలన్నారు. కానీ నేను సొంత ఖర్చులతో కానిస్టేబుల్ శిక్షణ, టెట్, యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించి ఆదుకున్నానని, నేను నిర్వహించిన దాంట్లో ఎంతోకొంత మందికి ఉద్యోగాలు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మరోమారు మీ బిడ్డగా నన్ను ఆశీర్వదిస్తే అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుకై దుబ్బాక నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలే నా గెలుపుకు నాంది అని, కార్యకర్తలు లేకుంటే ఏ నాయకుడు గెలవడని గుర్తుంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వంశీనాథ్, భూపాల్, వెంగల్‌రావు, రఘువీర్, కర్నె పాండు, ఆయా గ్రామాల బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భూములు ఇచ్చిన కాంగ్రెస్‌ను మరువద్దు

## మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి





చేర్యాల, అక్టోబర్ 25, మనం న్యూస్ః గతంలో పేదలకు భూములు ఇచ్చిన కాంగ్రెస్‌ను మరువద్దని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం చేర్యాల పట్టణంలోని రేణుక గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో పేదలకు భూములు ఇచ్చిన కాంగ్రెస్‌ను మరువద్దన్నారు. పళ్లా రాజేశ్వర్‌రెడ్డికి ఒక పదవి ఉన్న రెండవ పదవి కోసం ఎదురు చూస్తున్నాడని, ఇక్కడ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదన్నారు. స్థానికేతరున్ని స్థానికులు నమ్మొద్దని, దూర ప్రాంతాల నుండి వచ్చేది దోచుకెళ్లడానికే అన్నారు. కేసీఆర్ మన తెలంగాణ నిధులను దుబాయ్, అమెరికాకు దోచుకెళ్లాడని విమర్శించారు. కోట్ల రూపాయలతో పళ్ల రాజేశ్వర్ రెడ్డి పంచడానికి వస్తున్నాడని, ఆ డబ్బంతా అవినీతి సొమ్మేనన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తపసాపల్లి, బొమ్మకూర్, లద్నూరు రిజర్వాయర్‌లు తాను కట్టించినవేనని ఏ ముఖం పెట్టుకొని కేసీఆర్ నేను ఈ డ్యామ్‌లు కట్టించానని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి దమ్ముంటే ఎన్నికల్లో నిలబడాలని డిమాండ్ చేశారు. స్థానికుడైన తనను భారీ మెజార్టీతో గెలిపించాలని, వెంటనే చేర్యాల రెవెన్యూ డివిజన్‌నుతానే స్వయంగా ముందుండి డివిజన్ జిఓ కాపీని తీసుకువచ్చి ప్రజల ముందు ఉంచుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్‌రెడ్డి, జేఏసి చైర్మన్, కో చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, పురుమ ఆగంరెడ్డి, మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్‌రెడ్డి, కొమ్మూరి రాకేష్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, కౌన్సిలర్ చెవిటి లింగం, సందుల సురేష్, తుమ్మలపల్లి సంజీవులు, ముత్యాల యాదగిరి, వెలుగల రఘువీర్, బద్దిపడగ శ్రీనివాస్‌రెడ్డి, రాగుల శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ము రవి, మంజ మల్లేశం, నందిగామ రాకేష్, కృష్ణ, దాసరి శ్రీకాంత్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హెచ్‌సిఏ నూతన అధ్యక్షులుగా జగన్‌మోహన్‌రావు

## శుభాకాంక్షలు తెలిపిన ఎస్‌సిఏ కార్యదర్శి

సిద్ధిపేట, అక్టోబర్ 25, మనం న్యూస్ ప్రతినిధిః హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన ఎ. జగన్‌మోహన్‌రావు బుధవారం రోజున బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను సిద్ధిపేట మున్సిపల్ కౌన్సిలర్, సిద్ధిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్, జమ్ముఖాన్, ఇర్ఫాన్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌సిఏతోపాటు ఎస్‌సిఏ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని వారు కోరారు. జగన్ మోహన్‌రావు నేతృత్వంలో క్రికెట్ క్రీడాకారులకు మరింత ప్రోత్సహం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ



కొండపాక, అక్టోబర్ 25, మనం న్యూస్ః కొండపాక మండలం దుద్దెడ టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. బుధవారం సాయంత్రం సుమారు అర కిలోమీటరు దూరంలో వాహనాలు నిలిచాయి. బతుకమ్మ దసరా పండుగల నేపథ్యంలో సొంత గార మాలకు వెళ్లిన వారు తిరిగి హైదరాబాద్‌కు ప్రయాణం కావడంతో వాహనాల రద్దీ పెరిగింది. టోల్ ప్లాజా వారు వాహనాల రద్దీని తగ్గించేందుకు కౌంటర్లను పెంచి చర్యలు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



కొండపాక, అక్టోబర్ 25, మనం న్యూస్ః కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం స్టేజి వద్ద ఆటో బైక్ ఢీ కొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. సిద్దిపేట నుండి మల్లాద్రి ద్విచక్ర వాహనంపై కుకునూరుపల్లి వెళ్తుండగా సిద్దిపేట నుండి చిన్నకిష్టాపూర్ వైపు వెళ్తున్న ఆటో వెనుక నుండి ఢీ కొనడంతో మల్లాద్రికి ఆటోలో ఉన్న రమణి, లక్ష్మిలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని వారికి ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు.

## సాయుధ బలగాల ఫ్లాగ్‌మార్చ్



చిన్నకోడూరు, అక్టోబర్ 25, మనం న్యూస్ః శాంతిభద్రతల విష యంలో ప్రజలకు విశ్వాసాన్ని కల్పించేందుకు పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్వేత ఆదేశాల మేరకు అడిషనల్ డిసిపి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, రక్షణలో భాగంగా ప్రజలకు భరోసా కల్పించేందుకు సాయుధ పోలీస్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. బిఎస్‌ఎఫ్ డిఎస్‌పి రాథోర్, ఏసిపి సురేందర్‌రెడ్డి, సిఐ చేరాలు, ఎస్ఐ సుభాష్ గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అందుబాటులో ఉండే నాయకుడితోనే గ్రామాల అభివృద్ధి

### ఐదేళ్లకోసారి వచ్చే నాయకుడు మనకు వద్దు

### బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

### ఆయా పార్టీల నుండి 300 మంది బిఆర్ఎస్‌లో చేరిక

సంగారెడ్డి, అక్టోబర్ 25, మనం న్యూస్ః ఐదేళ్లకోసారి ప్రజల మధ్యకు వచ్చే నాయకుడు మనకు అవసరం లేదని, నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి చేసే నాయకుడు కావాలని బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. కొండాపూర్ మండలం మల్కాపూర్‌లో కాంగ్రెస్, బీజేపిల నుండి సుమారు 300 మంది నా యకులు బిఆర్ఎస్‌లో బుధవారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజలు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని సూచిం చారు. తనను గెలిపిస్తే నిత్యం ప్రజల మధ్య ఉండి సేవ చేస్తానన్నారు. మల్కాపూర్ నుండి భారీ మెజార్టీ గ్రామస్తులు హామీ ఇచ్చారు. మల్కాపూర్ గ్రామ ప్రజలు పూల వర్షంతో, బాణాసంచాలు కాల్చి, చింతా ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే నాయకుడు కావాలా...



ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న చింతా ప్రభాకర్ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు. మల్కాపూర్ చెరువుకు రూ.4 కోట్లు మంజూరైనట్లు వివరించారు.





## శాంతిభద్రతల పరిరక్షణకై

# ప్రత్యేక పోలీస్ బలగాల కవాతు



### హుస్నాబాద్ ఏసిపి సతీష్

హుస్నాబాద్, అక్టోబర్ 25, మనం న్యూస్ః త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్రం నుండి వచ్చిన ప్రత్యేక పోలీస్ బలగాల ద్వారా కవాతు నిర్వహించినట్లు హుస్నాబాద్ ఏసిపి సతీష్ అన్నారు. బుధవారం రోజున హుస్నాబాద్ పట్టణంలో సిపి శ్వేత ఆదేశానుసారం కేంద్ర బలగాలైన సశస్త్ర సీమా బల్ సిబ్బందితో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వజ్రాయుధమని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలో ఓటు ప్రాధాన్యత చాలా గొప్పదని, ఓటు హక్కును ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమకు నచ్చిన వ్యక్తికి ఓటేసి గెలిపించుకోవాలన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపు లకు పాల్పడితే వెంటనే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 లేదా డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినా, ఇబ్బందులకు గురిచేసినా, మద్యం పంపిణీ వంటి చర్యలకు పాల్పడితే సీ - విజిల్ యాప్ ద్వారా ప్రజలు ఫిర్యాదు చేయాలని వారు తెలిపారు. ఈ ఫ్లాగ్‌మార్చ్‌లో సిఐ కిరణ్, ఎస్ఐలు మహేష్, వివేక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలి

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్
### -రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దు
### -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



సంగారెడ్డి, అక్టోబర్ 25, మనం న్యూస్: వానాకాలం 2023-24 సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం చేశామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లాల కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లు, కస్టమ్ మిల్లింగ్ రైస్ కేంద్రాల వద్ద అన్ని వసతుల ఏర్పాట్లు, టార్పాలిన్ కవర్లు, తేమ, యంత్రాలు, గోనె సంచుల అందుబాటు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ వానాకాలం ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా చేపట్టాలన్నారు. కస్టం మిల్లింగ్ రైస్ వందశాతం పూర్తి కావాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలో సిఎంఆర్ డెలివరీ 72 శాతం పూర్తయిందని, మరింత వేగవంతం చేసేలా పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, త్వరితగతిన వందశాతం పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, సివిల్ సప్లై డిఎం సుగుణ భాయ్, డిఎస్ఓ వనజాత పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలి

### పట్టణ పద్మశాలి అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం



సదాశివపేట, అక్టోబర్ 25, మనం న్యూస్: ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని పట్టణ పద్మశాలి అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం అన్నారు. ఆదివారం జరగబోయే సదాశివపేట పట్టణ పద్మశాలి కమిటీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే పద్మశాలికి ఎమ్మెల్యే సీటు సంగారెడ్డి నియోజకవర్గానికి కేటాయించడం మనకు గర్వకారణమన్నారు. ఈ తరుణంలో పద్మశాలి ఐక్యతను చాటి చెప్పే అవసరం ఎంతైనా ఉందని, కావున సంగారెడ్డి పట్టణ పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కేవలం చింతా ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని కేసీఆర్‌కు చింత ప్రభాకర్ విజయాన్ని బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నక్క ప్రభాకర్, డబ్బా నాని, చింత చంద్రశేఖర్, కోటా రవిందర్, గంజి వెంకటేశం, ఎన్నం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌ఎస్‌ఓ ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



పాపన్నపేట, అక్టోబర్ 25, మనం న్యూస్: మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన మంగలి పోచయ్య మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంతప్ప, వార్డు సభ్యులు ఆకుల శ్రీధర్, మంగలి లక్ష్మణ్, ఎండి. అబేద్ హుస్సేన్, చాకలి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా సునీత లక్ష్మారెడ్డి

మెదక్, అక్టోబర్ 25, మనం న్యూస్: మెదక్ జిల్లాలోని నర్సాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డి పేరును సీఎం కేసీఆర్ ఖరారు చేశారు. సీఎం కేసీఆర్ ప్రగతిభవన్‌లో బుధవారం సునీత లక్ష్మారెడ్డికి బి ఫామ్ అందించారు. కాంగ్రెస్ పార్టీ తరుపున నర్సాపూర్ నియోజకవర్గం నుండి 1999, 2004, 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సునీతా లక్ష్మారెడ్డి గెలిచారు. 2009లో వైఎస్ఆర్ మంత్రివర్గంలో చిన్ననీటి వనరుల శాఖ మంత్రిగా పని చేశారు. ఆ తర్వాత రోశయ్య మంత్రివర్గంలో కొనసాగారు. 2010లో కిరణ్‌కుమార్‌రెడ్డి కేబినెట్‌లో మహిళా శిశు , దివ్యాంగుల సంక్షేమ స్వయం సహాయక సంఘాలు, ఇందిరా క్రాంతి పథకం, పింఛన్‌ల శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2004 నుండి 2009 వరకు శాసనసభ మహిళా శిశు సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్‌గా కొనసాగారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన సునీత లక్ష్మారెడ్డి 2019 ఏప్రిల్‌లో సీఎం కేసీఆర్ పిలుపు మేరకు గులాబీ కండువా కప్పుకున్నారు. అనంతరం మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్‌గా సునీతా లక్ష్మారెడ్డి నియామకమయ్యారు. కాగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి సునీత బి ఫామ్ అందుకోవడంతో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పోటీలో ఉండరని తెలుస్తోంది.

## ఘనంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్

# రాజనర్సు జన్మదిన వేడుకలు

### సీఎం కేసీఆర్‌ను కలిసి
### ఆశీస్సులు తీసుకున్న రాజనర్సు

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 25, మనం న్యూస్: సిద్దిపేట మాజీ మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు జన్మదిన వేడుకలు బుధవారం





రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కేసీఆర్‌ను హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సీఎం కేసీఆర్ ద్వారా ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును సైతం మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు రాజకీయంగా తన సేవలను ఎల్లప్పుడూ ప్రజలకు మరింత విస్తరిస్తూ మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించి తన సేవలందించాలని వారు ఆకాంక్షించారు.



## ముఖ్యమంత్రిని ఓడించేందుకు ఢిల్లీ పార్టీలు ఒక్కటయ్యాయి

### మంత్రి హరీష్‌రావు



సదాశివపేట, అక్టోబర్ 25, మనం న్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఓడించేందుకు ఢిల్లీ పార్టీలు ఒక్కటయ్యాయని మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. సదాశివపేట పట్టణంలో మన్ బీన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముఖీమ్ మంత్రి హరీష్‌రావు సమక్షంలో బుధవారం బిఆర్ఎస్‌లో చేరారు. మంత్రి మాట్లాడుతూ కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి రోజు మాట్లాడుకుంటూ ఎన్నికల్లో పని చేస్తున్నారని విమర్శించారు. సంగారెడ్డిలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ నిర్లక్ష్యంతో గురుకుల విద్యార్థిని మృతి

### ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని పేరెంట్స్ కమిటీ డిమాండ్



మెదక్, అక్టోబర్ 25, మనం న్యూస్: ప్రిన్సిపల్ నిర్లక్ష్యం ఓ విద్యార్థి ప్రాణాన్ని బలి తీసుకుంది. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఎర్రోళ్ల శంకరమ్మ అనారోగ్యంతో విద్యార్థి స్వగ్రామమైన నేరడిగుంటలో మృతి చెందింది. గత నెల రోజులుగా హాస్టల్‌లో ఉండి అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థి ఎర్రోళ్ల శంకరమ్మను అటు ఆసుపత్రిలో చూపించక, ఇటు తల్లిదండ్రులకు చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి ఒక నిండు ప్రాణం బలి అవ్వడానికి కారణం అయిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మెదక్ ప్రిన్సిపల్ వరలక్ష్మిపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పేరెంట్స్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. వివరాల్లోకి వెళ్తే ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామానికి చెందిన ఎర్రోళ్ల మొగులయ్య కూతురు శంకరమ్మ ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం మెదక్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో చదువుతుంది. గత నెల రోజులుగా కళాశాలలో అనారోగ్యంతో బాధపడుతున్నా సిబ్బంది, ప్రిన్సిపల్ పట్టించుకోకపోవడంతో తినడానికి, జుట్టు వేసుకోవడానికి ఇబ్బంది పడుతుండగా తోటి విద్యార్థులు తినిపించడం, జుట్టు కూడా తోటి విద్యార్థులు వేయడం అంటే విద్యార్థి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పరిస్థితి విషమించడం, దసరా సెలవులు రావడంతో ప్రిన్సిపల్, హౌజ్ టీచర్, హెల్త్ సూపర్‌వైజర్ ఇంటికి పంపి చేతులు దులుపుకున్నారు. ఇంటికి రాగానే తల్లిదండ్రులకు విషయం చెప్పగానే ఆసుపత్రి చుట్టూ తిరగడంతో తీరా ఇన్ని రోజులు ఏం చేశారని అమ్మాయి ప్రాణానికి గ్యారంటీ లేదని వైద్యులు చెప్పగా చదువురాని పేద తల్లిదండ్రులు నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. ప్రిన్సిపల్ విద్యార్థి ఆరోగ్యం గురించి ముందే సమాచారం ఇస్తే తమ కూతురు బతికి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ తీరును నిరసిస్తూ గురుకుల పేరెంట్స్ కమిటీ ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాగా ఇదే ప్రిన్సిపల్ వరలక్ష్మిపై అర్హత లేదని ఉపాధ్యాయులను నియమించుకోవడం వంటి పలు ఆరోపణలు ఉన్నాయి. ఈ నిరసనలో పేరెంట్స్ కమిటీ బాధ్యులు జయప్రకాష్, రమేష్, నగేష్; శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కార్యకర్తలే బిఆర్ఎస్ బలం

**-30 రోజులు నాకోసం కష్టపడండి.. ఐదేళ్లు మీకు సేవ చేస్తా**

**-ప్రతి గడపకు బిఆర్ఎస్ పథకాలు వివరించాలి**

**-బిఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి**



దుబ్బాక టౌన్, అక్టోబర్ 25, మనం న్యూస్: బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తలే ప్రతి నాయకుడితో సమానమని దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాకలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గంప నాగేశ్వర్‌రావు, బిఆర్ఎస్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు లేనిదే లీడర్లు లేరని, కార్యకర్తల కష్టం వల్లే తాము గెలుస్తామన్నారు. మేము ఐదేళ్లు పదవిలో ఉన్నప్పటికీ కార్యకర్తకు రిటైర్మెంట్ ఉండదని పార్టీ అంటేనే కార్యకర్తతో సమానమన్నారు. దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థిగా కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలంతా నా కోసం 30 రోజులు కష్టపడండి, తర్వాత ఐదేళ్లు మీకు నిత్యం సేవ చేస్తానన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా మూడవసారి ఎన్నుకోవడానికి మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర రాష్ట్రాల వారు ఆశ్చర్యపోతున్నారని, అదే అభివృద్ధి మనకు మరింత కావాలన్నారు. అంతేకాకుండా తాను ఎమ్మెల్యేగా గెలిస్తే గజ్వేల్, సిద్దిపేట తరహాలో దుబ్బాకను అభివృద్ధి చేస్తానన్నారు. మీ అందరి ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే రాష్ట్రంలోనే దుబ్బాక నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెడుతానన్నారు. కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా దగ్గరుండి ప్రతి సందర్భంలోనూ అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి రాజీనామా

**-అదే బాటలో అనేక మంది నాయకులు**

**-నేడు మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక**




పాపన్నపేట, అక్టోబర్ 25, మనం న్యూస్: తమకు పదవులు ముఖ్యం కాదని, అభివృద్ధి పనులు కూడా ముఖ్యమని, బిఆర్ఎస్ పార్టీతో అది సాధ్యం కాకపోవడం వల్లే పార్టీని వీడుతున్నట్లు పాపన్నపేట ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం మండల కేంద్రంలోని మంజీరా గార్డెన్స్‌లో మండల ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లతో కలిసి బిఆర్ఎస్‌కు మూకుమ్మడి రాజీనామా చేశారు. అనంతరం మండల సీనియర్ నాయకులు ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి ఇరువురు మాట్లాడుతూ నమ్మిన కార్యకర్తల కోసం బిఆర్ఎస్ పార్టీలో ఉండి సేవ చేయడంలో ఇబ్బందులు, అదేవిధంగా తమకు వ్యక్తిగతంగా ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాజీనామా చేస్తున్నామన్నారు. 2014లో ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి సూచన మేరకు పార్టీలో చేరామని, పార్టీ ఎంపిటిసిగా, ఎంపిపిగా, మండల పార్టీ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిందని, దానికి అనుగుణంగానే మండలంలో పార్టీ పటిష్టతకు కృషి చేశామన్నారు. కానీ తాము వ్యక్తిగతంగా ఎన్నో ఇబ్బందులకు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మైనంపల్లి హనుమంతరావు, మెదక్



నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ సమక్షంలో సుమారు 1200 మంది కాంగ్రెస్‌లో చేరి రోహిత్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఇన్ని రోజులు తమకు సాగుకొచ్చిన వారందికీ ధన్యవాదాలు తెలుపుతూ తమ రాజీనామాను పెద్ద మనసుతో అంగీకరించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పద్మ దేవేందర్‌రెడ్డిని కోరారు. అనంతరం కొత్తపల్లి సొసైటీ చైర్మన్ తెర్ల రమేష్ గుప్త, ఎంపిటిసిలు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గెలుపులో మా కార్యకర్తల కృషి మాత్రమే ఉందని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కనీసం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లలో కనీసం పది సార్లు సర్పంచ్‌లకు ఫోన్ చేయలేదని, తాము ఫోన్ చేసినా కనీసం లిఫ్ట్ చేయలేదన్నారు. బాచారం ఎంపిటిసి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్న పద్మా దేవేందర్‌రెడ్డి కనీసం సర్పంచ్, ఎంపిటిసిలను కూడా గుర్తుపట్టకపోవడం బాధాకరమన్నారు. రాజీనామా చేసిన వారిలో బాచారం ఎంపిటిసి నాగమణి, అరికెల ఎంపిటిసి స్వప్న రాజునాయక్, బాచారం యువజన నాయకుడు గణేష్ ముదిరాజ్, దాసరి శ్రీధర్, కటికెం బాలయ్య, తాడెపు మహిపాల్, అట్కురి సాయిబాబా, పట్నం రాములు, పట్నం యాదగిరి సహా సుమారు 40 మంది రాజీనామా చేశారు.

# నేడు పాపన్నపేటకు మైనంపల్లి రాక

### పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్

పాపన్నపేట, అక్టోబర్ 25, మనం న్యూస్: మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులు పాపన్నపేటకు రానున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నిన్న పాపన్నపేట ఎంపిపి చందన ప్రశాంత్‌రెడ్డి సహా పలువురు ఎంపిటిసిలు సొసైటీ చైర్మన్, సొసైటీ డైరెక్టర్లు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు తదితరులు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన నేపథ్యంలో వారిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడానికి మండల కేంద్రంలోని మంజీరా గార్డెన్‌కు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

